క్లుప్తంగా

జాతీయ సదస్సులో గేట్స్ విద్యార్థుల ప్రతిభ



ప్రథమ బహుమతిని గెలుపొందిన విద్యార్థులు

గుత్తి: అనంతపురం జేఎన్‌టీయూలో గురువారం జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు(టెక్నికల్ సింపోజియం) నిర్వహించారు. మొత్తం 100 ఇంజినీరింగ్ కాలేజీలు పాల్గొన్న సదస్సులో గుత్తి గేట్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు(ఈసీఈ) అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించారు. ఈసీఈ విద్యార్థులు బషీర్, జస్వంత్, మౌనికను గేట్స్ సీఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ అరవింద్, హెచ్‌ఓడీ అభినందించారు.

ఆకట్టుకున్న ట్రాక్టర్ రివర్స్ పోటీలు



బహుమతి అందిస్తున్న ఆలూరు రమణారెడ్డి

బుక్కరాయసముద్రం: శ్రీరామ నవమి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ట్రాక్టర్ రివర్స్ పోటీలను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జెండా ఊపి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ శ్రీరామనవమి పండగను ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలు దేవుడు ప్రసాదించాలని ఆమె కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి పోటీల్లో మొదటి బహుమతి కింద రూ.20 వేల విలువ చేసే ఫ్రిజ్‌ను విజేత గోవిందుకు (బీకేఎస్) అందజేశారు. రెండో బహుమతి రెండవ బహుమతి కూలర్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు చికెన్ నారాయణస్వామి రాము(ఆనందరావు పేట) అందించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నందినేని మల్లికార్జున, పురుషోత్తం, సాకే లక్ష్మీనారాయణ, రంగనాథ్, తదతరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ పవిత్ర కార్యం



టీ షర్టులు, టోపీలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: గత 15 ఏళ్లగా ఏటా క్రమం తప్పకుండా క్రైస్తవ సంఘాల అధ్యక్షుడు వైపీ బాబు నేతృత్వంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రన్ ఫర్ జీసస్ అనే ది ఒక పవిత్ర కార్యమని సీఎస్ఐ డివిజన్ చైర్మన్ రెవరెండ్ పాస్టర్ డేవిడ్ నాయక్ అన్నారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో గురువారం వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బాబు అధ్యక్షతన రన్ ఫర్ జీసస్ కు సంబంధించిన టీ షర్టులు, టోపీలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 8న రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. క్రైస్తవులందరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీఎస్ఐ చర్చి పాస్టర్ సోలోమన్ బాబు, సీఎస్ఐ చర్చి కమిటీ సెక్రెటరీ సురేంద్ర బాబు, ఆర్ఎస్ సెక్రెటరీ చార్లెస్, పాస్టర్లు, క్రైస్తవ సేవకులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

యాడికి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు 10 శాతం ధరావతు చెల్లించాలని పేర్కొన్నారు.

రాయితీ సద్వినియోగం చేసుకోండి



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్నఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: వ్యవసాయ యంత్రాలు, ఇతర పనిముట్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వైవీఆర్ సూచించారు. కసాపురం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ అనే వ్యక్తి సబ్సిడీతో ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఆయన అల్లుడు జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి ట్రాక్టర్‌ను రైతు షేక్ మస్తాన్‌వలికి అందజేశారు.

కమనీయం..సీతారాముల కల్యాణం







పాతగుంతకల్లులో సీతారాములను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వైవీఆర్, తిమ్మంపల్లిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి, కొట్టాలపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



కసాపురంలో గజ వాహనంపై ఊరేగుతున్న సీతారాములు

గుంతకల్లు టౌన్: పాతగుంతకల్లులోని ఆంజనేయ స్వామి ఆలయం, రాజేంద్రనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. గురువారం ఉదయం ఆలయ వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ రామచంద్ర మూర్తి, సీతమ్మ అమ్మవార్ల కల్యాణం జరిపించారు. వందలాది మంది భక్తాదులు ఈ కల్యాణాన్ని తిలకించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరై సీతారాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్.మోహన్, కసాపురం ట్రస్ట్ బోర్డు సభ్యుడు త్యాగరాజు, ఆలయ కమిటీ ప్రతినిధి పాపన్న, వైఎస్సార్‌సీపీ పట్టణాఅధ్యక్షుడు సుంకప్ప పాల్గొన్నారు. కసాపురం రోడ్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, పీఅండ్‌టీ కాలనీలోని రుక్మిణీ పాండురంగ స్వామి దేవాలయం, బెంచికొట్టాలలోని రామాలయం, పాతగుంతకల్లులోని గవివెంకటేశ్వరస్వామి ఆలయాల్లో రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తరించారు.

కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు షురూ..

పట్టణ నడిబొడ్డున ఉన్న అతిపురాతనమైన కోదండ రామాలయంలో శ్రీరామనవమి మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను విశేష పుష్పాలతో అలంకరించి భక్తాదులకు దర్శనభాగ్యం కల్పించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డితో పాటు ఏడీఆర్ఎం సూర్యనారాయణ, తదితర పురప్రముఖులు సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వైవీఆర్‌ను ఆలయ ఈఓ మఠం మల్లికార్జున శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం, 7న శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు ఈఓ మల్లికార్జున తెలియజేశారు.

నార్పల: మండల వ్యాప్తంగా ఉన్న రామాలయాలల్లో గురువారం సీతారాములకు ఉదయం నుంచి పూజలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని కోదండరామాలయం, అంబేద్కర్ కాలనీలో ఉన్న సీతారాముల ఆలయం, వాల్మీకి ఆలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, స్వాతిలత దంపతులు సీతారాములల కల్యాణం జరిపించారు. సాయంత్రం సీతారాములను, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలు గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచు మన్నీల సుప్రియ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, బాలనాగి బాలకృష్ణ, చికెన్ గోపాల్, నాగరాజు, పల్లె భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

యాడికి: మండల వ్యాప్తంగా గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆసుపత్రి కాలనీలోని సీతారామాలయం, చింతవనం ఆంజనేయస్వామి ఆలయంలో ఉప సర్పంచు కాసా చంద్ర మోహన్, వైఎస్సార్‌సీపీ మండలకన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయలచెరువు గ్రామంలో మాణిక్య సీతరామ స్వామి ఆలయం, రామరాజుపల్లె కోదండ రామాలయం, పెద్దపేట సంజీవరాయుడు, చందన గ్రామంలోని అభయాంజ నేయ స్వామి ఆలయాల్లో నవమి వేడుకలు నిర్వహించారు. రాయలచెరువులో సర్పంచు తలారి అరుణ, నాగేష్ , శివలక్ష్మీ, శివయ్య, దంపతుల చేత అర్చకులు హరికృష్ణ శర్మ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పానకం అందజేశారు. రామరాజుపల్లె కోదండరామస్వామి ఆలయంలో గ్రామస్తులు అన్నదానం చేశారు.

గుత్తి: గుత్తిలోని కోట రామస్వామి ఆలయం, ఎస్సీ కాలనీలోని రామాలయం, మాల కాలనీలోని రామాలయం, గురుపాద స్వామి ఇంటిలోని రామాలయం, గుత్తి ఆర్ఎస్, ఎస్ఎస్ పల్లిలోని రామాలయాలు, చెట్నేపల్లి రామాలయం తదితర ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటలోని రామస్వామి ఆలయంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మధుసూదన్ గుప్తా, ఆర్.జితేందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థ ప్రసాదాలు, పట్టు వస్త్రాలు ప్రదానం చేశారు. సీతారాముల కల్యాణం జరిపించారు. పట్టణంలోని చెర్లోపల్లి కాలనీలో గురుపాద స్వామి రామాలయంలో అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. గురుపాద స్వామి దంపతులు, నర్సారెడ్డి దంపతులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిశోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీకాంత్, కోశాధికారి రాచమడుగు ఉమ, వాసవీ మహిళా మండలి అధ్యక్ష,కార్యదర్శులు భాగ్యలక్ష్మి, ఆర్వేటి సుకన్య, యువజన సంఘం అధ్యక్షులు యక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: మంగళవాయిద్యాలు,వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. తిమ్మంపల్లి కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణానికి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి రమాదేవి హాజరయ్యారు. ప్రధాన అర్చకులు శేషగిరిశర్మ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేతుల మీదుగా పూజలు చేయించారు. తిరుమలాపురంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో సర్పంచు రామాంజులరెడ్డి దంపతులు పాల్గొన్నారు. యల్లనూరు పాతపేట, తిరుమలాపురం, తిమ్మంపల్లి, చింతకాయమంద, పాతపల్లి తదితర గ్రామాల్లో వెలసిన రామాలయంలో కొలువుదీరిన సీతారాముల వారి కల్యాణం వేడుకలా నిర్వహించారు. తిమ్మంపల్లిలో పురవీధుల్లో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఆలయాల వద్ద బెల్లం పానకం, పెసరపప్పు, అన్నదానం చేశారు.

గార్లదిన్నె: మండలంలోని కల్లూరు అగ్రహారం, కొట్టాలపల్లి, సంజీవపురం, మర్తాడు, పాపినేపాళ్యంలో శ్రీరామనవమి వేడుకలు గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

గుత్తి రూరల్: బసినేపల్లి తండా, జక్కలచెరువు ఆర్ఎస్, మాముడూరు గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జాము నుంచే సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో జరిగిన కల్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బసినేపల్లి తండాలో సర్పంచ్ సుశీలమ్మ, వైఎస్సార్‌సీపీ నేత లాలునాయక్ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బుక్కరాయసముద్రం: మండలంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సీతారామాలయంలో సీతారాముల కల్యాణం కమనీయంగా సాగింది. పొడరాళ్ల, రేగడి కొత్తూరు, రేకులకుంట, వడియంపేటలోని రామాలయాల్లో సీతారాముల కళ్యాణం జరిపించారు. కొట్టాలపల్లిలోని రామాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల ఉత్సవ మూర్తులను రథంలో అధిష్టంపజేసి ఊరేగించారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్ సీపీ నేత ఆలూరు రమణారెడ్డి సీతారాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

ఆత్మ సీతారామస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే

శింగనమల: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శింగనమలలో అతి పురాతనమైన ఆత్మసీతారామస్వామి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మసీతరాముల స్వామికి అభిషేకాలు చేయించారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఏప్రిల్ 5 వతేది రాత్రి 7 గంటలకు కల్యాణం నిర్వహించడానికి ఏర్పాట్లపై ఆలయ అర్చకులు, గ్రామస్తులతో మాట్లాడారు.

పెద్దవడుగూరు: రాంపురం, కోటకొండ, క్రిష్టిపాడు, చిన్నవడుగూరు, పెద్దవడుగూరు, లక్ష్మంపల్లి గ్రామాల్లోని రామాలయాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సీతారాముల కల్యాణం నిర్వహించారు. చిత్రచేడులో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

పామిడి: పామిడి, ఎద్దులపల్లి, కాలాపురంలో గురువారం శ్రీరామనవమి పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక పామిడమ్మ వీధిలోని సీతారామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణానికి ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు దంపతులు హాజరయ్యారు. స్థానిక పెన్నానది రాముని రథోత్సవాన్ని సాయంత్రం నిర్వహించారు. అలాగే పామిడి మహాయోగ దత్తపీఠంలో ఆ పీఠాధిపతి సురేంద్ర మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను చేపట్టారు.



నార్పల: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



గుత్తి: కన్యకా పరమేశ్వరి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



పామిడి: సీతారాముల కల్యాణం జరిపిస్తున్న ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వీరా దంపతులు

వైభవం.. సీతారాముల కల్యాణం

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పలు రామాలయాలు, హనుమాన్ ఆలయాల్లో కోదండ రాముని కల్యాణం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక జింకా వీధిలోని ప్రసిద్ధ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం 11 గంటలకు ప్రధాన అర్చకుడు జానకీరామశర్మ స్వాములను కల్యాణ వేదికపైకి తీసుకొచ్చారు. ఉభయందార్లు స్వామికి పట్టు వస్త్రాలు అందించగా ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం కల్యాణ తంతు పూర్తి చేశారు. కమిటీ సభ్యులు బియ్యం గింజలపై రాసిన శ్రీరామ నామాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏటా బెంగళూరు నుంచితెప్పించిన మంచి ముత్యాలను తలంబ్రాలుగా వాడడం ఇక్కడి ప్రత్యేకతగా చెప్పుకుంటారు.

పలు ఆలయాల్లో కల్యాణ వేడుకలు

పట్టణంలోని బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. విజయనగర్ కాలనీ, శ్రీరాములపేట, రెడ్డివారిపాలెం, పుట్లూరు రోడ్డు, ఆసుపత్రి పాలెం. కృష్ణాపురం ఒకటవ రోడ్డు, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో కోదండ రాముని కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో పెద్ద ఎత్తున అన్నసంతర్పణ చేపట్టారు.



తాడిపత్రి అర్బన్‌విజయనగర్ కాలనీ రామాలయంలో కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం శ్రీరామ నవమి పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేకువజామునే ఆలయంలో స్వామికి అభిషేకాలు నిర్వహించిన అర్చకులు అనంతరం స్వామిని ప్రత్యేక పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఎమ్మెల్యే వైవీఆర్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి పల్లకీపై కొలువదీర్చారు. ఎమ్మెల్యేతోపాటు ఆలయ ఈఓ డీ. వెంకటేశ్వరరెడ్డి, ఏఈవో ధనుంజయ, అణువంశిక ధర్మకర్త సుగుణమ్మ ఆధ్వర్యంలో పల్లకీపై కొలువుదీరిన స్వామి వార్లను, కల్యాణోత్సవానికి అవసరమైన సామగ్రిని, సీతారాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయ సమీపంలోని గంగా నిలయం ప్రాంగణంలో వేదికపై కొలువుదీర్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం సుముహూర్తాన మాంగళ్యధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఆద్యంతం రామనామస్మరణ చేస్తూ భక్తి పారవశ్యంతో తన్మయత్వం పొందారు. భక్తులను అన్నదానం చేపట్టారు. సాయంత్రం సీతారాములు గజ వాహనంపై గ్రామంలో ఊరేగారు.

హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు

పుట్లూరు: రంగమనాయునిపల్లి సీతారామాంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం రాతిదూలం లాగుడు హోరాహోరీగా జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యువకులకు పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీలను నిర్వహించారు. మండలవ్యాప్తంగా శ్రీరామనవమి వేడులకు వైభవంగా నిర్వహించారు. పుట్లూరులోని రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో ఎంపీపీ రాఘవరెడ్డి, ఎంపీటీసీ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.



వృషభాల యజమానుని నగదు అందిస్తున్న బాలా రమేష్‌బాబు

యాడికి: మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సేద్యపు ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలను గురువారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బాలా రమేష్‌బాబు ప్రారంభించారు. వీరన్నపల్లెకు చెందిన చల్లా వెంకటరాముడు వృషభాలు ప్రథమస్థానంలో నిలిచాయి. విజేతకు బాలా రమేష్‌బాబు రూ.12 వేలు అందించారు. చంద్రాయునిపల్లె రామకృష్ణారెడ్డి వృషభాలు ద్వితీయ స్థానంలో నిలవగా బాల చైతన్య రూ.10వేలు, నిట్టూరు కొత్తపల్లె గ్రామానికి చెందిన సుల్తాన్ వృషభాలు తృతీయ స్థానంలో నిలవగా ధృవనారాయణ రూ.8 వేలు అందించారు.

ఘనంగా బయారెడ్డిస్వామి ఆరాధన

యల్లనూరు: కోడిమూర్తి గ్రామంలో బయారెడ్డి స్వామి ఆరాధన గురువారం ఘనంగా జరిగింది. స్వామికి భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన వసతిని ఏర్పాటు చేశారు. రాత్రి 9 గంటలకు డోన్ తాలూకా నక్కలవాగుపల్లి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు

బయారెడ్డిస్వామి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా రాతిదూలం లాగుడు పోటీలను అచ్యుతాపురం బయపరెడ్డి ప్రారంభించారు. పోటీలకు 8 జతల వృషభాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వృషభాల యజమానులకు వరుసగా రూ.50 వేలు, రూ.40వేలు, రూ.30 వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, 5వేలు, రూ.4వేలను ఆలయ కమిటీ సభ్యులు ప్రదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పుట్లూరు సీఐ వేణుగోపా, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



బయారెడ్డిస్వామి సమాధికి భక్తుల పూజలు

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

తాడిపత్రి టౌన్ : పట్టణంలోని యల్లనూరురోడ్డు విజయలక్ష్మీ హాల్ వద్ద నుంచి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరగనుం. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

బుక్కరాయసముద్రంలో..

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని సచివాలయం–5 పరిధిలో గుత్తి రోడ్డుకు ఎదురుగా ఉన్న హమాలీ కాలనీ, గాయిత్రీ కాలనీ, శర్మస్ కాలనీ, ఐలమ్మ కాలనీలలో శుక్రవారం సాయంత్రం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ఈమేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారులు వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు ఆస్తి పన్ను బకాయి చెల్లించండి

తాడిపత్రి టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి, కుళాయి పన్ను(నీటి), ఖాళీ స్థలాల పన్ను బకాయిదారులు శుక్రవారం సాయంత్రంలోపు ఒకే సారి పన్ను చెల్లించి వడ్డీమాఫీ మినహాయింపు పొందాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా సూచించారు. ఈమేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

నేడు 'వైఎస్సార్ ఆసరా సంబరాలు'

గార్లదిన్నె: కల్లూరులోని వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయ భాస్కర్ పేర్కొన్నారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి హాజరై డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత మెగా చెక్కు పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

అనాథ ఆశ్రమ విద్యార్థులకు భోజన వసతి

తాడిపత్రి టౌన్: ఆవుల తిప్పాయిపల్లిలోని రమణ మహర్షి అనాథ ఆశ్రమంలో విద్యార్థులకు కడప సాంకేతిక వ్యవసాయాధికారి లక్ష్మణ్‌కుమార్ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంఘం అధ్యక్షుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి శంకర్, కన్వీనర్లు శ్రీరంగయ్య, చెన్నకేశవులు, ఉపాధ్యక్షుడు వీర భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసులు, సభ్యులు లాయర్ కుమార్‌స్వామి, ఓబులేసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని బేతాపల్లి గ్రామంలో కడుపునొప్పి తాళలేక గురువారం ఆదిలక్ష్మి అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కొన్ని రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతుండేది. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. కడుపు నొప్పి తీవ్రం కావడంతో మనస్థాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్ర మాత్రలు మింగింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆదిలక్ష్మిని కుటుంబసభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు ఆమెను అనంతపురం తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



బోల్తాపడిన ఐచర్

గార్లదిన్నె: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం ఐచర్ వాహనం బోల్తాపడిన ఘటనలో ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల మేరకు..గార్లదిన్నె నుంచి వేరుశనగ పప్పు లోడ్‌తో వెళ్తున్న ఐచర్ వాహనం వే బ్రిడ్జి వద్దకు బయలుదేరింది. ఈక్రమంలో ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపైనే బోల్తాపడింది. అయితే ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

చెన్నమ్మ తిరునాల ప్రారంభం

పెద్దవడుగూరు: రావులుడికి గ్రామంలో వెలసిన చెన్నమ్మ దేవత తిరునాల గురువారం ప్రారంభమైంది. ఈసందర్భంగా గ్రామంలో గంగమ్మ పెట్టె మెరివని చేపట్టారు. శుక్రవారం సుడిబండిని బోగాలకట్ట వద్ద ఉన్న జమ్మిచెట్టు వరకూ ఊరేగించనున్నారు. ఏప్రిల్ 1న పక్క గ్రామాల ఎద్దులతో, 2న భీమునిపల్లి గ్రామానికి చెందిన ఎద్దులతో సుడిబండి లాగించనున్నారు. 3న నిండు తిరునాల జరగనుంది. ఈసందర్భంగా పచ్చి కట్టెలతో మంట పెట్టి పచ్చికుండలో పాలు పోసి పొంగిస్తారు. పాలు ఏవైపు పొర్లితే ఆవైపు నుంచి వర్షాలు వస్తాయని ప్రజల ప్రగాఢ నమ్మకం.


గుండెపోటుతో సీపీఐ మండల కార్యదర్శి మృతి



వెంకటేష్(ఫైల్)

యాడికి: స్థానిక పోలీ స్టేషన్ సమీపంలో ఉన్న సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ గురువారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు. బుధవారం సాయంత్రం వెంకటేష్‌కు ఛాతీలో నొప్పి రావటంతో అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స ఫలించక పోవడంతో అక్కడే మృతి చెందాడు. మాజీ సర్పంచులు వీకే విశ్వనాథరెడ్డి, వీకే ప్రదీప్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జాఫర్, నాయకులు వీరభద్రస్వామి,తాడిపత్రి రంగయ్య, గుత్తి రామదాసు, పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, రాఘవ, బషీర్, రజాక్ తదితరులు వెంకటేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఓపీడీఆర్ మహాసభలు జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న ఓపీడీఆర్ నాయకులు

గుంతకల్లుటౌన్: ఏప్రిల్ 2న అనంతపురంలోని వీకే భవన్‌లో జరిగే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓపీడీఆర్) ఉమ్మడి అనంతపురం జిల్లా 11వ మహాసభలను విజయవంతం చేయాలని సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ వి.నాగరాజు కోరారు. గురువారం సాయంత్రం స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో జిల్లా మహాసభల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. జిల్లా మహాసభలకు ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు చిన్నా, నారాయణ, శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, రామాంజి, కుమార్ పాల్గొన్నారు.